# Telephonic conversation between Prime Minister and His Excellency MahindaRajapaksa, Prime Minister of Sri Lanka

May 27, 2020

---

# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరియు శ్రీలంక ప్రధాన మంత్రి గౌరవనీయ మహింద రాజపక్స మధ్య టెలిఫోన్ సంభాషణ

మే 27, 2020

శ్రీలంక ప్రధాన మంత్రి గౌరవనీయ మహింద రాజపక్స శ్రీలంక పార్లమెంటులో మొట్టమొదటిసారిగా అడుగుపెట్టి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేడు ఫోన్‌లో మాట్లాడారు.

గౌరవనీయ రాజపక్స శ్రీలంక అభివృద్ధి కోసం తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో చేసిన కృషిని ప్రధాన మంత్రి గుర్తుచేశారు, అలాగే ఆయన ఉజ్వలమైన భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీలంకలో భారతీయ మూలాలు కలిగిన ప్రముఖ నాయకుడు శ్రీ ఆర్ముగన్ తొండమాన్ నిన్న హఠాన్మరణం చెందడం పట్ల ప్రధాన మంత్రి తన సంతాపం వ్యక్తం చేశారు. భారత్ మరియు శ్రీలంక మధ్య అభివృద్ధి భాగస్వామ్యం పురోగమించేలా చేయడంలో శ్రీ తొండమాన్ పోషించిన కీలక పాత్రను ప్రధాని గుర్తు చేసుకున్నారు.

కోవిడ్-19 మహమ్మారి కారణంగా ప్రస్తుతం నెలకొన్న ఆరోగ్య, ఆర్థిక ప్రభావాలు అలాగే వీటిని ఎదుర్కొనేందుకు ఇరు దేశాల్లో చేపడుతున్న చర్యల గురించి నేతలు చర్చించారు. ఈ సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో శ్రీలంకకు అన్నివిధాలా మద్దతుగా నిలిచేందుకు భారత్ సిద్ధంగా ఉందని గౌరవనీయ రాజపక్సకు ప్రధాన మంత్రి హామీనిచ్చారు.

**న్యూఢిల్లీ**
**మే 27, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.